మహబూబ్‌నగర్

వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# అలంకారప్రాయంగా కొనుగోలు కేంద్రాలు

**నర్వ, నవంబరు 8 ప్రభాతవార్త:** రైతే రాజు... రైతు లేనిదే రాజ్యం లేదు. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చే నాయకులు, రైతులు బాధలు పడుతున్న కనికరించని అధికారులు కూడా లేకపోవడం శోచనీయం. పిఎసిఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో గత 10 రోజులు క్రితం నర్వ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక శాసన సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలతో సొసైటీ, ఐకెపి అధికారుల చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. ఐకేపీ, సొసైటీ అధికారుల సూచన మేరకే లాంచనంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఇక్కడున్న అధికారులు ధాన్యం కొనుగోల్లు ప్రారంభించిననాటి నుండి ఈరోజు వరకు ఒక్క బస్తా ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని నర్వ మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదని అధికారుల తీరుపట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాయికోడు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సుమారు ఇరవై నుండి ముప్పై లారీల వరకు ధాన్యం కల్లాలలో ఆరబోసి ఉన్నాయి. వర్షం వస్తేఎవరు బాధ్యత వహించాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారుల నిరక్ష్యంల్ల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా వ్యవహరించడంతో కలెక్టర్ స్పందించాల్సిన అవసరం ఉంది. ఐకేపీ అధికారులు, సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రం వైపు వచ్చిన దాఖలాలు కూడా లేవని రైతులు తెలిపారు. వర్షం వస్తే కల్లాల్లో ఉన్న ధాన్యం పై కప్పుకోవడానికి టార్పాలిన్ పటాలు కూడా లేకపోవడం రైతులను విస్మయానికి గురిచేస్తుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కల్లాలలో ఉన్న ధాన్యాన్ని తక్షణమే ఎగుమతి జరిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.



కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యం



నిరుపయోగంగా కొనుగోలు కేంద్రం



**10 రోజులు అయింది వడ్లు ఎండి..**

**ఒక బస్తా కూడా కొనుగోలు చేయలేదు:**

కల్లాలలో ఉన్న ధాన్యం ఎండి 10 రోజులు అవుతుంది. ఒక బస్తా కూడా ఎగుమతి జరగలేదు. అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేయనప్పుడు ఎందుకు కొనుగోలు కేంద్రాలని ఓపెనింగ్ చేయాలి. అధికారులు త్వరగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

**– జి. అంజి, రైతు రాయికోడ్ గ్రామం**

**కొనుగోలు కేంద్రం ఓపెనింగ్ చేశారు వెళ్ళిపోయారు :**

ఓపెనింగ్ రోజు వచ్చారు అధికారులు కొనుగోలు కేంద్రాలు తెరిచారా, అమ్మకాలు జరుగుతున్నాయా, కాంటాలు వేస్తున్నారా, ఏమి చూడకుండా ఎమ్మెల్యే మెప్పుకోసం ఓపెనింగ్ రోజు వచ్చి ప్రారంభించి వెళ్ళిపోయారు. రైతులు ఇబ్బందులు పట్టించుకునే అధికారి లేడు. ఎమ్మెల్యే, ఉన్నత అధికారులు స్పందించి ధాన్యం ఎగుమతి జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి.

**– బి.అశోక్ , రైతు కొత్తపల్లి గ్రామం**



# పీపీసీ సెంటర్‌లు వెంటనే ఓపెన్ చేయాలి

- సిఎంఆర్ త్వరగా పూర్తి చేయాలి
- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం
- హన్వాడ, మహమ్మదాబాద్, గండీడ్ మండలాల్లో గల రైస్ మిల్లుల తనిఖీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 8 ప్రభాతవార్త:** గండీడ్ మండలం లో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని వేపూర్ గ్రామం హన్వాడ మండలం ఎఫ్‌పి షాప్ తనిఖీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్ చేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ దేశాయిపల్లి గ్రామం మహమ్మాదాబాద్ మండలంలో గల ఐకేపీ నుంచి నడుస్తున్న వరి కొనుగోలు కేంద్రం తనిఖీ చేసారు. అక్కడ ఏపీఎంసిబ్బంది పాల్గొన్నారు మిగిలిన అన్ని పీపీసీలు రేపటికి ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో సిఎంఆర్ డెలివరీ ఇప్పటికి 96 పూర్తి అయింది ఇంకా మిగిలిన 4 సంబందించిన 5రైస్ మిల్లులు 1)లక్ష్మి బాలాజీ 2) షిర్డీ సాయి 3) లక్ష్మి వెంకటేశ్వర 4) మంజునాథ 5) శ్రీరామ హన్వాడ, మహమ్మదాబాద్, గండీడ్ మండలాల్లో గల రైస్ మిల్లులను తనిఖీ చేశారు. రైస్ మిల్లులు 24 గంటలు నడిపిస్తు సిఎంఆర్ త్వరగా పూర్తి చేయాలని రైస్ మిల్లుల యాజమాన్యాన్ని ఆదేశించారు అలాగే త్వరగా పూర్తి చేయించాలని ఆ మండలాల్ల సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ఆదిత్య గౌడ్‌కు బాధ్యత అప్పచెప్పారు. పైన పేర్కొన్న ఐదు రైస్ మిల్లులు సీఎంఆర్ పూర్తి చేయకుంటే ఖరీఫ్ 2025,26 వారికి అలాట్మెంట్ చేయొద్దని డిసిఎస్‌వో, డిఎంసిఎస్ లను ఆదేశించారు. అలాగే గండీడ్ మండలంలో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేశారు. అక్కడ గతవారం కింద కేజీబీవీ సందర్శించి గుర్తించిన సమస్యలు ఎంత వరకు పరిష్కారం అయ్యాయో అని పరిశీలన చేశారు. ఇంకుడు గుంత పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, అలాగే విద్యాలయంలో సీసీ కెమెరాల పని తీరును పరిశీలన చేశారు. అలాగే వేపూర్ గ్రామం హన్వాడ మండలంలో గల ఎఫ్‌పి షాప్ నెంబర్ 14 తనిఖీ చేశారు. అక్కడ డీలర్‌కు అతేంటిఫికెషయిన్ సర్టిఫికెట్ లేకపోవడం, ఎఫ్‌పి షాప్ గురించి బోర్డు కూడా సరిగ్గా లేకపోవడం చూసి డీలర్ కు షోకాస్ నోటీసు ఇవ్వాలని హన్వాడ తహసీల్దార్‌ను ఆదేశించారు. అక్కడ లబ్ధిదారులను బియ్యం బాగున్నాయ అని అడిగి తెలుసుకున్నారు.



రైస్ మిల్లులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న మధుసూదన్ నాయక్

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారికి జైలు శిక్ష

◆ మద్యం సేవించి వాహనాలు నడపవద్దు ◆ నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 8 ప్రభాతవార్త:** మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పలు ప్రమాదాలకు కారణమవుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. శుక్రవారం కల్వకుర్తి, ఊర్కొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టిబడిన వారిని కోర్టులో హాజరుపరచగా జూనియర్ సివిల్ జడ్జి కావ్య జైలు శిక్ష, జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. శిక్ష పడిన వారిలో కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన కొంగరి గౌతమ్‌కు 3 రోజుల జైలుశిక్ష, రూ.500ల జరిమానా, మార్చాల గ్రామానికి చెందిన తలకొండపల్లి రాములుకు 3 రోజుల జైలు శిక్ష రూ.500 జరిమానా విధించారు. అదేవిధంగా ఎల్లికల్ గ్రామానికి చెందిన నాగనులు శివకుమార్‌కు 24 గంటల జైలు శిక్ష, రూ.600 జరిమాన, దాదమోని వెంకటయ్యకు 24 గంటల జైలు శిక్ష రూ.600ల జరిమానా విధించారు. మరో ఇద్దరికీ రూ.1600 రూపాయల జరిమానా, సోషల్ సర్వీస్ విధించడం జరిగినది వారిలో అల్తాఫ్ రాంమ్ నగర్, నాగర్‌కర్నూల్ 500 రూపాయల జరిమానా, సోషల్ సర్వీస్. మహబూబ్ పాషా జెపి నగర్ కల్వకుర్తి, ఇతనికి 1100 రూపాయల జరిమానా సోషల్ సర్వీస్ శిక్షను విధించినట్లు ఎస్పీ తెలిపారు అదేవిధంగా ఊరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపినవారిపై జరిమానా విధించడం జరిగిందనీ వీరిలో రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాంబ మల్లేష్‌కు 1000ల జరిమానా, మాధారం గ్రామానికి చెందిన వెంకటేష్‌కు రూ.1100, రాంరెడ్డిపలిన్ల గ్రామానికి చెందిన కే.శేఖర్ రెడ్డి రూ.1100, ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన మల్లయ్యకు రూ.1200లు విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడిపితే ఇకపై వాహనం సీజ్‌తో పాటు కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్పి హెచ్చరించారు.



జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

# ఒక్కటి కాదు ఏడు..

◆ ఒకే చోట కుప్పగా పాములు

◆ జడ్చర్ల మండలం నసర్లబాదులో ఘటన

**జడ్చర్ల, నవంబరు 8 ప్రభాతవార్త:** జడ్చర్ల మండల పరిధిలోని నసురుల్లాబాద్ గ్రామ సమీపంలో కావాలి యాదయ్య అనే రైతు పొలంలో ఇల్లు కట్టుకున్నాడు. శనివారం మధ్యాహ్నం తన ఇంటి సమీపంలో పాము ఉండటం గమనించి సర్పరక్షకుడు డా. సదాశివయ్య కి సమాచారం అందించారు. సదాశివయ్య శిష్యులు రవీందర్, భరత్ కు అక్కడికి చేరుకుని చూడగా ఒక బండ కింద ఒక్కొక్కటిగా 7 వాన కోయిల (బాండెడ్ రేసర్) పాములు బయటకి వచ్చాయి. అన్నిటిని పట్టుకుని కుటుంబ సభ్యులకు జాగ్రత్తలు చెప్పారు. అర్జరోజైన్ ఫెసియోలేట అనే శాస్త్రీయ నామం గల ఈ పాములు కొలుబ్రిడే కుటుంబానికి చెందినవని, విషరహిత పాములని డా. సదాశివయ్య తెలిపారు. ఈ జాతికి చెందిన పాములు సాధారణంగా రెండు కలసి ఉంటాయని అంత కంటే ఎక్కువ కలసి ఉండటం అరుదు అని తెలిపారు. ఏదైనా ప్రమాదం ఉన్నప్పుడు ఇలా ఒకే ప్రదేశం లో ఉండే అవకాశం ఉండవచ్చని అన్నారు. ప్రజలెవ్వరు పాములు కనిపిస్తే భయపడకుండా మాకు తెలియజేస్తే వాటిని సురక్షితంగా అటవీ ప్రాంతాల్లో వదిలేస్తామని తెలిపారు.



ఒకే చోట ఏడు పాములు

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు**

**భారీ స్థాయిలో రక్తదానం చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**




కేక్ కట్ చేసి సంబరాలు చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**మహబూబ్‌నగర్, నవంబరు8 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణుల సమన్వయంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లాఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్.పి.వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వినోద్‌కుమార్, మారేపల్లి సురేందర్‌రెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీనాయకులు మాట్లాడుతూ "ప్రజల సంక్షేమం కోసం అంకిత భావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం ప్రజాసేవలో సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని, పేద, మధ్య తరగతి మరియు బలహీన వర్గాల సంక్షేమం, విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వంతీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రఅభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్నాయి"అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి రాములు యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, సిజే బెనహర్, ఏర్పుల నాగరాజు, నాయకులు తిరుమల వెంకటేష్, రామకృష్ణ, చెన్నయ్య, చంద్రమౌళి, యాదిరెడ్డి, కిషన్ నాయక్, ఖాజా, చందు యాదవ్, కుమార్, దోమ పరమేశ్, గోవింద్ యాదవ్, అలీం, వర్ధ రవి, పాతూరి రమేష్, జె.వెంకటయ్య, శ్యాం, కలీం పాల్గొన్నారు.

## 360 టిప్పర్ల మట్టి పోశాం..

- కౌన్సిలర్లు, ప్రజల సంతకాలు తీసుకున్నాం..
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 43మంది అనర్హులే..
- జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత

**జడ్చర్ల, నవంబర్ 8 ప్రభాతవార్త:** ప్రజల అవసరాల మేరకే, వారి ఆమోదంతోనే సంతకాలు తీసుకొని రోడ్లపై ఏర్పడిన గుంతల్లో మట్టి పోసి చదును చేశామని ఇప్పటి వరకు మున్సిపాలిటీ పరిధిలో 360టిప్పర్ల మొర్రం పోశామని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నర్సింహులు తెలిపారు. శుక్రవారం వార్త దినపత్రికలో "ఏం జరుగుతోంది" జడ్చర్ల మున్సిపాలిటీపై సర్వత్రా చర్చనీయాంశం అనే శీర్షిక పేరుమీద ప్రచురితమైన వార్తకు ఆమె స్పందించారు. మున్సిపాలిటీలో కొన్ని అత్యవసర పనులు తప్ప ప్రతి పనిని కౌన్సిల్ ఆమోదంతోనే –మిగతా3లో..



# ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదువుకోవాలి

- సమాజ మార్పు చదువుతోనే సాధ్యమవుతుంది
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి

**గద్వాల టౌన్ నవంబర్ 8, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదవాలని, అప్పుడే సమాజ మార్పు సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే బండ్లకృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని రీ.శీ ఫంక్షన్ హాల్ లో జిల్లా ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు లక్ష్యంతో చదువుకోవాలని అప్పుడే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు ప్రతి ఒక్కరు చదువుకోవాలనివారి తల్లిదండ్రులు విద్యార్థులకు పాఠశాలకు పంపాలనీ సూచించారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత మైన విద్యను అందించడం జరుగుతుందనీ, అదే విధంగా అత్యున్నత విద్యకు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గద్వాల లోని గురుకుల పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ, పీజీ పాలిటెక్నిక్, మెడికల్, నర్సింగ్ కాలేజీలను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే పరిస్థితి లేకుండా అన్ని సదుపాయాలను కల్పించడం జరిగిందనీ, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు మోటివేషన్ అవగాహన ఎంతో అవసరమని చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న విషయాల పైనకూడా అవగాహన కలిగి ఉండాలి అని పేర్కొన్నారు. విద్యార్థులు ఒక ఉన్నతమైన లక్ష్యంతో భవిష్యత్తును నిర్ణయించు కోవాలనీ, పదో తరగతి నుండి జీవితంలో ఇంటర్‌దశలో మలుపు తిరుగుతుందన్నారు. అదేవిధంగా చెడువ్యసనాలకు బానిస కాకూడదనీ, మంచి దారిలోనడవాలనీ అప్పుడే బంగారు భవిష్యత్తు వైపుగా అడుగులు వేస్తారని సూచించారు. జరగబోయే పదవ తర గతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతం సాధించి గద్వాల నియోజక వర్గానికి, మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్‌జంబు రామన్‌గౌడు, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, ప్రైవేట్ స్కూల్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు బాబునాయుడు, గౌరవాధ్యక్షుడుబీచుపల్లి, వివిధ పాఠశాల కరస్పాండెంట్స్, ఉపాధ్యాయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

# సన్న బియ్యం కేంద్ర ప్రభుత్వ పుణ్యమే

◆ రేషన్ షాపులో కాంగ్రెస్ క్యారీ బ్యాగులు

◆ ప్రధానమంత్రి మోడీ ఫోటో లేని క్యారీ బ్యాగులు

◆ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్

**వనపర్తి రూరల్, నవంబరు 8 ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా పౌరసరఫరాల శాఖ పంపిణీ చేస్తున్న సన్న బియ్యం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పంపిణీ చేస్తున్నప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తమ ప్రభుత్వమే పంపిణీ చేస్తుందని ప్రచారం చేసుకోవడం విడ్డూరకరంగా ఉందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డుపై ఒక వ్యక్తికి 6 కేజీల బియ్యం ఇస్తుండగా ఐదు కేజీల బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా కేవలం ఒక కేజీ బియ్యమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన కేంద్ర ఆహారభద్రత పథకం కింద గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పీఎంజీకేవై) పథకం ద్వారా దేశంలోని నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న సంకల్పంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా పేద ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. దేశంలో కటిక దారిద్రంతో జీవిస్తున్న పేదల ఆకలి తీర్చేందుకు ఈ పథకం ఎంతోదోహదపడుతుందన్నారు. ఇటీవల రేషన్ షాపులలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి పౌర సరఫరాల శాఖ మంత్రి ఫోటోలతో కూడిన ఉచిత ఆరు గ్యారెంటీల పథకం అమలు చెయ్యకుండా దర్జాగా క్యారీ బ్యాగులు పంపిణీ చేయడం ఎంతవరకు సబబుఅని ప్రశ్నించారు. సన్నబియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం అనే పేరుతో ప్రభుత్వం ముద్రించిన ఈ బ్యాగుల పంపిన చేయడం పై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బియ్యం పథకం కోసం మొత్తం కేంద్రప్రభుత్వం రూ.5,489కోట్లు ఖర్చు –మిగతా3లో..



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్




పిఎం మోడీ ఫొటోలేని రేషన్ బ్యాగు

# వీధి శునకాలకు ఫంగస్

**కౌకుంట్లలో చర్మవ్యాధులతో బాధపడుతున్న ఊర కుక్కలు**

**దేవరకద్ర, నవంబరు 8 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో వీధి శునకాలు వింత రోగాలతో బాధపడుతున్నాయి. చర్మంపై తోలు ఊడిపోయి బక్కచిక్కి, నీరసించి చనిపోతున్నాయి. కరోనా వైరస్ కలకలం నేపథ్యంలో ఊర కుక్కలకు ఏదో వైరస్ సోకిందని, ఇది ఏ మహమ్మారోనని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వాటి కారణంగానే చర్మ వ్యాధులు వస్తున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు ఇది వేగంగా సోకుతున్నట్లు అనుమానిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి, మండల పశు వైద్యాధికారికి సమాచారం అందించాలని ప్రజలు కోరుతున్నారు.



ఫంగస్ సోకి వీధి శునకాలు బక్కచిక్కిన దృశ్యం

## ప్రజల మన్నలను పొందేలా పని చేయాలి

- నిత్య జీవనంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి
- వనపర్తి సీఐ కృష్ణయ్య

**వనపర్తి ప్రతినిధి, నవంబరు 8 ప్రభాతవార్త :** క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజల మన్నలను పొందేలా పోలీసులు పని చేయాలని వనపర్తి సీఐ కృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయ అవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు వనపర్తి సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్, సివిల్ పోలీస్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు ఉదయాన్నే కనీసంఒక అరగంట వ్యాయామం, నడక ఏదో ఒకటి చేయాలని, సాధ్యమైనంత వరకు బయట ఆహారం తీసుకోకుండా రెగ్యులర్‌గా హెల్త్ చెకప్ చేసుకోవాలని సీఐ సూచించారు. వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ, యూనిటీ, ఫిజికల్ ఫిట్నెస్ లాంటి ఎన్నో ఉపయోగాలు ఉంటాయని తెలిపారు. క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీస్ శాఖకి, జిల్లాకి మంచి పేరు తెచ్చేలాగా పని చేయాలని అన్నారు. సిబ్బందికి ఏదైనా సమస్య వుంటే ఎప్పుడైనా తనను కలుసుకొని తమ సమస్యను తెలియజేసుకోవచ్చని అన్నారు. ఈ పరేడ్‌లో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, అన్ని పోలీస్టేషన్లకానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్సైలు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.



వీక్లీ పరేడ్ కార్యక్రమంలో సీఐ కృష్ణయ్య

## పత్తి కూలీలను తరలించే
# వాహనాలపై ప్రత్యేక నిఘా

- డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- ప్రతిడ్రైవర్ ఓ కుటుంబానికి ప్రాణ రక్షకుడు
- జాగ్రత్తగా నడిపితేనే అందరూ సురక్షితంగా ఇంటికి చేరతారు
- ధన్వాడ ఎస్సై రాజశేఖర్


అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

**ధన్వాడ, నవంబరు 8 ప్రభాతవార్త :** పత్తి సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో పత్తి కూలీలను ఎక్కించుకుని వెళ్తున్న వాహనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. రహదారులపై ప్రమా దాలు పెరుగుతున్న నేపథ్యంలో ధన్వాడ పోలీసు స్టేషన్ పరిధిలోని వాహనాల డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, నిరక్ష్యంగా డ్రైవింగ్ చేయరాదని ధన్వాడ ఎస్సై రాజశేఖర్ హెచ్చ రించారు. మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి పత్తి కూలీలు ఉదయం బొలెరోలు, ఆటోలు, ట్రాక్టర్లలో ఎక్కి పంట పొలాలకు బయలుదేరుతున్నారని ఆయన తెలిపారు. ఇలాంటి వాహనాల్లో అధికసంఖ్యలో కూలీలు ఎక్కించుకోవడం ప్రమాదాలకు దారితీస్తుందని గుర్తుచేశారు. ట్రాక్టర్ ట్రాలీలలో ప్రయాణించకూడదని, తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగిన ప్రయాణ వాహనాలనే ఉపయోగించాలని సూచించారు.

**అధికారుల హెచ్చరికలు..**ధన్వాడమణిపూర్, గోటూరు రహదారులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కేసులునమోదు చేయనున్నట్లు పోలీసులు హెచ్చరించారు. డ్రైవింగ్ సమయంలో వేగం నియంత్రణలో ఉంచాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు. కూలీలు జాగ్రత్తగా ఉండాలి.

**కూలీలు జాగ్రత్తగా ఉండాలి..** అదేవిధంగా పత్తికూలీలు కూడా తమభద్రత పట్లజాగ్రత్తగా ఉండాలని, వాహనాల్లో ఎక్కువమంది ఎక్కకూడదని విజ్ఞప్తి చేశారు.స్థానిక రైతు సంఘాలు, పత్తి మార్కెట్ కమిటీలు, డ్రైవర్లసంఘాలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్సై సూచించారు.

**పోలీసులకు స్థానికుల అభినందనలు..** ధన్వాడ పోలీసుల ఈ చర్యను గ్రామస్థులు స్వాగతించారు. ప్రతి సంవత్సరం పత్తి సీజన్‌లో జరిగే ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం మంచిదని పలువురు అభిప్రాయపడ్డారు.

## స్నేహం అర్థం చూపించిన డిగ్రీ మిత్ర బృందం


నగదు సహాయం అందజేస్తున్న మిత్రులు

**ఊట్కూర్, నవంబరు 8 ప్రభాతవార్త:** మనుషులు మారినా స్నేహం మాత్రం ఎప్పటికీ నిలిచి పోతుంది అనే మాటను నిజం చేస్తూ 2005,06 డిగ్రీ మిత్రబృందం మరోసారి తమ మానవతా హృదయాన్ని చాటింది. స్థానిక శ్రీరామ్‌నగర్ వీధికి చెందిన ల్యావరి రామకృష్ణ మరణించడంతో ఆయన కుటుంబం కష్టాల్లో ఉందని తెలిసిన స్నేహితులు ముందుకు వచ్చారు. స్నేహబంధానికి అర్థం చెప్పుతూ, రామకృష్ణ భార్య ల్యావరి లక్షి ్మకి రూ.30,000 నగదు సహాయంతో పాటు బియ్యం, వస్త్రాలుఅందజేశారు.జీవితంలో డిగ్రీలు మర్చిపోతాంకానీ స్నేహం మాత్రం గుర్తుండిపోతుందని అని గ్రామస్తులు ప్రశంసించారు. ఈ ఉదాత్త చర్య గ్రామంలో అందరి హృదయాలను తాకింది. కార్యక్రమంలో 2005-06 విద్యా సంవత్సరానికి చెందిన డిగ్రీ మిత్రులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనుల్లో అక్రమాలు

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వనపర్తి జిల్లా కమిటీ నాయకులు ప్రసాద్

**ఆత్మకూర్ నవంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపట్టినటువంటి రోడ్డు మరమత్తు పనులలో పలు అక్రమాలు చోటు చేసుకుంటున్న అధికారులు పట్టించుకోవడంలేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వనపర్తి జిల్లా కమిటీ నాయకులు ప్రసాద్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఈ మేరకు ఆయన శనివారం రోజుఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు నుండి మహబూబ్నగర్ జిల్లా పరిధిలోని ఉంద్యాల గ్రామం వరకు రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టినటువంటి రోడ్డు మరమ్మత్తు పనుల్లో కనీసం అధికారుల పర్యవేక్షణ కూడా లేకుండా పోయిందని పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తూ నాణ్యతలేని పనులు చేయడం మూలంగా ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరమ్మత్తు పనులకు సంబంధించి తారు రోడ్డుపై ముందుగా డస్ట్ మరియు కంకర వేసి అనంతరం కారు వేయాల్సి ఉండగా కాంట్రాక్టర్ మాత్రంఇస్టారాజ్యంగా వ్యవహరిస్తూ కేవలం డస్ట్ కంకర మాత్రమే వేసిచేతులు దులుపుకున్నాడని తద్వారా పరిమితికి మించిన కంకర వేయడంతో వాహనదారులు తీవ్రెక్కతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనుల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టి నాణ్యతతో కూడిన రోడ్డు పనులు చేపట్టాలని లేని పక్షంలో సిపిఐ ఎంఎల్ మాస్లైన ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పునుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంబడి స్థానిక మండల నాయకులు ఉన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు


మైనర్ డ్రైవింగ్‌పై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య

**నారాయణ పేట, నవంబరు 8 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణంలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య తల్లిదండ్రులు విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వ హించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. మైనర్ పిల్లల చేత వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని ఇది ప్రమాదాలకుదారితీసే అవకాశం ఉందని తెలిపారు.రోడ్డు భద్రత అందరి బాధ్యతని గుర్తుచేశారు. తల్లిదండ్రులు నిరక్ష్యం వహిస్తే వాహనాలను సీజ్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లలకు ట్రాఫిక్ నియమాలు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## సైన్స్, మూఢనమ్మకాలపై
## సదస్సును విజయవంతం చేయండి

**మక్తల్ టౌన్, నవంబరు 8 ప్రభాతవార్త:** నాస్తిక సమాజం జాతీయ పూర్వాధ్యక్షులు కె.అయ్యన్న సంస్మరణ సందర్భంగా ఈనెల 9న మహబూబ్‌నగర్‌లో తలపెట్టిన సైన్స్ మూఢనమ్మకాలపై కరపత్రం మక్తల్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేయడం జరిగింది. ఆధునిక యుగంలో సైన్స్ మానవ జీవితాన్ని పూర్తిగా మార్చివేసింది. వ్యాధుల నివారణ నుంచి అంతరిక్ష పరిశోధన వరకు, సైన్స్ ఆధారాలతో కూడిన జ్ఞానాన్ని అందిస్తూ మనిషిని ముందుకు నడిపిస్తోంది. కానీ ఇప్పటికీ మూఢనమ్మకాలుసమాజంలో బలంగానాటుకొని ఉన్నాయనారు.మూఢనమ్మకాలు అశాస్త్రమైనవి సైన్స్ యొక్క బలం ఒక విషయాన్ని ఆధారాలతో ప్రయోగాలు, పరిశోధనలు, గణాంకాలపై ఆధారపడుతుంది.మూఢనమ్మకాల వల్ల మానసిక ఒత్తిడి పెరుగుతుందని గ్రహణం సమయంలో గర్భిణీలు బయటకు రాకూడదనే నమ్మకం శాస్త్రీయంగా తప్పు. ఇది కేవలం భయం సృష్టిస్తుంది. మూఢనమ్మకాల నమ్మడం వల్ల రత్నాలు, పూజల కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూ ఆర్థిక నష్టాల పాలవుతున్నారు. ఈ కార్యక్రమంలో నాస్తిక సమాజం జిల్లా నాయకులు పోలప్ప, బిఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి చంద్రశేఖర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్,కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు గొల్లపల్లి నారాయణ, కార్యవర్గ సభ్యులు రవికుమార్,అక్షయ్ కుమార్, తేజ, దుబాయ్ ఆంజనేయులు, అభ్యుదయ్ పాల్గొన్నారు.


కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి
- కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలి
- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్


కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్


కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**వనపర్తి, నవంబరు 8 ప్రభాతవార్త:** వరి ధాన్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ అన్నారు. శనివారం కొత్త కోటలోని పాక్స్ వరి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు.రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమవరిధాన్యాన్ని విక్రయించాలని తెలియజేశారు.వరి ధాన్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని సూచించారు. రైతులు పంట తెచ్చిన రోజు రిజిస్టర్లలో ఏ రోజు తెచ్చారు. తెచ్చినప్పుడు ఎంత తేమశాతం ఉంది అనే వివరాలను నమోదు చేసుకుని,సీరియల్ నెంబర్ల వారీగా కొనుగోలు చేసి పంపించాలన్నారు.బరువు కొల్చే యంత్రాలు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియనిర్వహించాలన్నారు.వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే తూకంచేసి కేటాయించిన మిల్లుకు తరలించాలని సూచించారు.జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్ మోహన్ ఇతర అధికారులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## 17న ఢిల్లీలో లక్షలాదిమందితో దళిత ఆత్మగౌరవ ర్యాలీ

-ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్

**కల్వకుర్తి, నవంబర్8 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై గత నెల అక్టోబర్ 6న జరిగిన దాడి ఘటనపై ఇప్పటికీ చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ మండిపడ్డారు. కల్వకుర్తి పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుడు అయినందుకె జస్టిస్ గవాయ్ పై దాడి చేశారని, దేశ రాజధానిలోనే ఈ ఘటన జరిగిన, పోలీసులు, న్యాయవ్యవస్థ, హక్కుల సంఘాలు, ఇప్పటికీ, సుమోటోగా స్పందించకపోవడం విస్మయాన్ని కలిగిస్తోందన్నారు. ధర్మం విశ్వాసాల పేరుతో, జరిగే ఈ రకమైన దాడులపై కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని, నిందితులకు శిక్షలు లేదంటే భవిష్యత్తులో మరింత ప్రమాదకర ఘటనలు జరుగుతాయన్నారు. జాతీయ నేతలు ఖండనలకు తనిఖీ పరిమితం చేశారని, కేంద్ర ఢిల్లీ ప్రభుత్వాలు, సైతం తగిన చర్యలు తీసుకోలేదని, దళితులపై జరుగుతున్న వివక్ష, అణిచివేతను ఎదుర్కొనేందుకే ఈ నెల 17న హలో విద్యార్థిచలో ఢిల్లీ, నినాదంతో లక్షలాది మందితో, అఖిల భారత దళిత ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించబోతున్నామంటూ రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్ మాదిగ పిలుపునిచ్చారు.విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి దుబ్బ నాగేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ బుక్కపురం మహేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొయ్యల భరత్, ఎంఎస్ఎఫ్ కల్వకుర్తి మండల అధ్యక్షులు దేవరాజ్, వినోద్ శేఖర్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్న దృశ్యం

**దేవరకద్ర, నవంబరు8 ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పారిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని, రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపన్ పల్లి సురేందర్ రెడ్డి, గుడిబండ అమరేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం దేవరకద్ర మండలం గోపన్ పల్లి, గుడిబండ,( గామలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ నాయకులతో కలిసి, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, అమరేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు,సిఇఓ శ్రీనివాసులు, రైతులు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేసిన లబ్ధిదారులు


ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**ఇటిక్యాల నవంబరు 8 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు 5లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించు కునేందుకు మొదటి విడతలో గ్రామాలలోని అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని శివ్వనపల్లి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు 9 ఇండ్లు మంజూరు కాగా అందులో లబ్ధిదారు వడ్డే సరోజమ్మ అనే మహిళ ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేసి మంచి రోజు కావడంతో శనివారం ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేసి పూజ కార్యక్రమం నిర్వహించింది. ఇందిరమ్మ ఇంటి యజమాని ఆహ్వానం మేరకు మరియు ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు. అల్లంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రుక్మానందరెడ్డి. సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి జయ చంద్రారెడ్డి. మెడికల్ మద్దిలేటి యాదవ్. కొప్పుల ప్రభాకర్ రెడ్డి. రామచంద్రారెడ్డి. గోవర్ధన్. రాజ్ కుమార్. అల్లా బకాష్. మహేశ్వర్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి.రాజు. శాంతన్న ప్రభాకర్.. యువరాజు. స్వాములు. తదితరులు పాల్గొన్నారు..

**మొదటి విడతలో రానివారికి రెండవ విడతలో ఇండ్లు వస్తాయి: కాంగ్రెస్ నాయకులు...**మండల పరిధిలోని శివనంపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవడంతో లబ్ధిదారులు గృహప్రవేశం చేసి పూజా కార్యక్ర మం నిర్వహించిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రుక్మా నందరెడ్డి. సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి గుర్తు చేశారు.అలాగే రాష్ట్రంలో పేదలకు నియోజకవర్గానికి 3,500 ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని లబ్ధిదారులు నిర్మాణపనులు చేసుకుంటున్నారని అంతేకాక అర్హులై ఉండి మొదటి విడతలో ఇండ్లు రానివారికి రెండవ విడతలో ఇండ్లు వస్తాయని అలాంటి వారు ఎవరు అధైర్య పడవద్దని ప్రజలకు సూచించారు. అంతేకాక జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాలేదని మాట్లాడుతున్నారని కానీ ఇటిక్యాల మండలం శివన్నంపల్లిలో 3 నెలల్లో వడ్డే సరోజమ్మ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసి గృహప్రవేశం చేసిందని టిఆర్ఎస్ పార్టీ నాయకులకు వారు సమాధానం ఇచ్చారు. అలాగే లబ్ధిదారు వడ్డే సరోజమ్మకు ఇప్పటికే ప్రభుత్వం 4 లక్షల రూపాయలు అకౌంట్లో జమ చేసిందని చివరి బిల్లు కూడా త్వరలో అకౌంట్లో జమ కావడం జరుగుతుందనిఈగ్రామంలో మరో 2ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి
- మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప


వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**దేవరకద్ర, నవంబరు8 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్, దేవరకద్ర కాంగ్రెస్ నాయకులు అన్నారు. దేవరకద్ర మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దేవరకద్ర కాంగ్రెస్ నాయకులతో కలిసి,మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు రూ.2 వేల 38లు, సాధారణ రకానికి క్వింటాలుకు రూ.2 వేల 369లుగా మద్దతు ధర నిర్ణయించినట్లు, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500లు అదనంగా అందించనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పారిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని,ధాన్యం తడవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులనుఆదేశించారు.రైతుల తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వకొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈవో శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి జెడ్పిటిసి లక్ష్మీకాంత్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు పారుఖ్ అలీ, నాయకులు అంజన్ కుమార్ రెడ్డి, కొండ శ్రీనివాస్‌రెడ్డి, కొండ గోవర్ధన్‌రెడ్డి, ఆదిహనుమంత్‌రెడ్డి, వీరప్పయ్య, చైర్మన్ నరసింహారెడ్డి, రఘువీర్ వర్మ, రాంపండు, చంద్రమౌళి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సిపిఐ బస్సుజాతను విజయవంతం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు


మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు

**వనపర్తి, నవంబరు8 ప్రభాతవార్త :** గోపాల్‌పేట, రేవల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం గోపాల్‌పేట మండల కేంద్రంలో నిర్వహించారు. సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు పాల్గొని మాట్లాడుతూ ఖమ్మంలో జరుగు సిపిఐ 100 వసంతాల ముగింపు సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల గద్వాల జిల్లా కేంద్రంలో ప్రారంభమైన బస్సు జాత ఈనెల 15న మధ్యాహ్నం 12 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని ఆ బస్సు జాత వనపర్తి జిల్లాలో పెబ్బేరు,వనపర్తి, కొత్తకోట, మదనాపురం, ఆత్మకూరు, అమరచింత తదితర మండలంలో సిపిఐ వందేళ్ళ పోరాట చరిత్రను ప్రచారం చేస్తూ అనంతరం నారాయణపేట జిల్లాకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ శాఖల నుండి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జాతను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్ట్

**ఇటిక్యాల నవంబర్ 8, ప్రభాతవార్త:** మహిళ హత్యాయత్నం కేసులో నిందితుడు ఎరుకలి వెంకట్రాములును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కే.రవి తెలిపారు. వారి కథనం మేరకు మండల పరిధిలోని మొగలి రావల్ చెరువు గ్రామంలో గత సెప్టెంబర్ నెల 13వ తేదీన మహిళపై అదే గ్రామానికి చెందిన ఎరుకలి వెంకట్రాములు అనే వ్యక్తి తన కోరిక తీర్చమని అడిగినందున ఆమెఅందుకు నిరాకరించడంతో ఆమెను చంపాలనేఉద్దేశంతో కత్తితో పొడిచి పారిపోయినట్లు నిందితుడు అప్పటి నుండి పరారీలోఉండగా ఎట్టకేలకు పోలీసులు నిఘాఉంచి పట్టుకొని అరెస్టు చేసి అల్లంపూర్ కోర్టుకు తరలించగా కోర్టు మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జైలుకు తరలించామని అతనిపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై కే.రవి తెలిపారు.

## మద్దూరు నుండి శబరిమలకు
## పాదయాత్రగా బయలుదేరిన అయ్యప్ప భక్తులు


శబరిమలకు పాదయాత్రగా బయలుదేరిన అయ్యప్ప భక్తులు

**మద్దూరు, నవంబరు 8 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రం నుండి అయ్యప్ప భక్తులు మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన హనుమంతు అలాగే మొగల్ మడక చెందిన అంజయ్యలు శబరిమల కు పాదయాత్రగా శనివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప భక్తులను ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో పాటు గురు స్వాములు శ్రీనివాస్ రెడ్డి స్వామి, సురేందర్ గౌడ్ స్వామి, చికినికి మహేష్ స్వామి తదితరులు సన్మానించి సాగనంపారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం


మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**వడ్డేపల్లి, నవంబరు 8 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కలుకుంట్ల గ్రామంలో రైతు వేదిక వద్ద శనివారం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప, పిఎసిఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి , సీఈవో శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్‌మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ సహకారంతో ప్రభుత్వం కనీస మద్దతు రూ.2,400 కల్పిస్తుందని రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎకరాకు 18.50 క్వింటాళ్ల చొప్పున మొక్కజొన్నను కొనుగోలు చేస్తుందన్నారు.కాబట్టి రైతులు బ్యాంక్ అకౌంట్,ఆధార్ కార్డు పొలం పాస్ బుక్కు,ఏఈఓ ధృవీకరణ పత్రం తీసుకొని కొను గోలు కేంద్రానికి రావాలని రైతులకు సూచించారు. అలాగే మొక్కజొన్న 14 తేమ శాతం ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులుగౌడ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌నాగేష్,ఏఈఓ రాజమోహన్ రైతులు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ అండర్ 19 బాలుర నేషనల్ వాలీబాల్ పోటీలకు రాజాపూర్ విద్యార్థి ఎంపిక


ఎంపికైన మరాఠి మణిచరణ్

**రాజాపూర్, నవంబరు 8 ప్రభాతవార్త:** ఎస్‌జీఎఫ్ అండర్ 19 బాలుర నేషనల్ వాలీబాల్ పోటీలకు రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన మరాఠి రాఘవేందర్-అనిత దంపతుల కుమారుడు మరాఠి మణిచరణ్ ఎంపికైనట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ శారదాబాయి తెలిపారు. గత నెలలో భువనగిరిలో 24,25,26 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మణిచరణ్‌ను ఎంపికచేసిన్నట్లు తెలిపారు. ఈనెల 12,13,24,15,16 తేదీల్లో మధ్యప్రదేశ్‌లో జరిగే ఎస్‌జీఎఫ్ 69 జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున మణిచరణ్ ఎంపికైన్నట్లు తెలిపారు.బాలానగర్ టీజీఎస్ఆర్‌డబ్ల్యూటీస్ కళశాలలో ప్రథమసంవత్సరం ఎంపీసీ విద్యనభ్యసిస్తున్న మణి చరణ్ గతంలో జమ్ముకాశ్మీర్‌లో జరిగిన అండర్ 17 ఎస్‌జీఎఫ్ వాలీబాల్‌టోర్నమెంట్‌లో పాల్గొని ప్రతిభ కనబర్చిన్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన మణి చరణ్‌ను కళాశాల ప్రిన్సిపల్, కోచ్ శివలతో పాటు రాజాపూర్, బాలానగర్ మండలాలకు చెందిన పలువురుఅభినందిస్తున్నారు.మధ్యప్రదేశ్‌లో జరిగే పోటీల్లో కూడా పాల్గొని ప్రతిభ కనబర్చాలని మణిచరణ్‌ను పలువురు ప్రశంసిస్తున్నారు.

## మొరం టిప్పర్ పట్టివేత : కేసు నమోదు

**ఊట్కూర్,నవంబరు8 ప్రభాతవార్త:** ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మొరాన్ని టిప్పర్‌లో తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన ఊట్కూర్ మండల పరిధిలోని వల్లంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఊట్కూర్ ఎస్సై రమేష్ వివరాల ప్రకారం దామరగిద్ద మండలం నుండి టీజీ-38-టీ-0152నంబరు గలటిప్పర్‌లో మొరం తరలిస్తుండగా, ఊట్కూర్ మండల పరిధిలోని వల్లంపల్లి గ్రామ శివారులో పోలీసులు ఆ టిప్పర్‌ను ఆపి అనుమతి పత్రాలు అడిగారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతిలేకపోవడంతో, టిప్పర్‌ను స్వాధీనం చేసుకొని డ్రైవర్ బి. శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక లేదా మొరం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రమేష్ హెచ్చరించారు.

# ఘనంగా సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినోత్సవం



వృద్ధాశ్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం





కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం







సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



**కల్వకుర్తి, నవంబర్8 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని డిడబ్ల్యూఓ, పిబిఎస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమ నిర్వహణకు కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఒక క్వింటాల్ బియ్యం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుల రమాకాంత్ రెడ్డి నూనె, కందిపప్పును వృద్ధులకు అందజేశారు. అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకులు సమకూర్చిన పండ్లను వారువృద్ధులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్య, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్‌కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, మార్కెట్ డైరెక్టర్లు రమాకాంత్ రెడ్డి, కొండల్, నాయకులు షానవాజ్ ఖాన్, గోరటి శ్రీనివాసులు, రవీందర్, పాండురంగారెడ్డి, చిత్తారి శీను, హరిదాసు, జమ్ముల శ్రీకాంత్, ప్రవీణ్, భాస్కర్, పడకంటి వెంకటేష్, దున్నసురేష్, శేఖర్, రామకృష్ణ, చంద్రయ్య, మహేందర్, శ్రీశైలం, వంశీ, పరుశరామ్, మహిళా నాయకురాలు రేష్మ బేగం ,రెహానా ,రజిత తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరు, నవంబరు8 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి ఆదేశాల మేరకు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 56వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకుబ్రెడ్, పండ్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, రామన్ గౌడ్, మోతే రాములు, సత్యనారాయణరెడ్డి, రణధర్ రెడ్డి, రాములు, రంగన్న యాదవ్, చంటి, గోపాల్, కటిక శీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**ఆత్మకూర్ నవంబర్8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారంరోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి నటువంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమించాలని అందుకు తోడుగా ప్రజలు కూడా ప్రభుత్వానికి మద్దతు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేకంగా తయారు చేసిన కేక్‌కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ మండల నాయకులు గాలి పంపు శ్రీనివాసులు మన వర్ధన్ రెడ్డి ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులునల్లగొండ శ్రీనివాసులు, గణేష్ మహేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఊట్కూర్, నవంబరు 8 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీరామ్ నగర్ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకుంటూ పార్టీ కార్యకర్తలు ఆనందోత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి.విఘ్నేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సూర్యప్రకాశ్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొక్కులింగం, మణెమ్మ తదితరులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నిజంగా అర్హులైన పేదవారికి అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని, ఆయన దీర్ఘాయుష్మాన్‌గా ఉండి ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోరం మహేశ్ రెడ్డి, కుర్వ వెంకటేష్, టప్ప యజ్ఞదత్తు, శంకర్, సందాపురంరవికుమార్, మల్లేపల్లి అశోక్, మధు, ఇబ్రహీం, రాఘవేందర్‌గౌడ్, నరసింహ, శబ్బు, అంజద్, నగేష్, శివరామరాజు, అర్పత్ పాల్గొన్నారు.

**నారాయణ పేట, నవంబరు8 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సివిఆర్ భవన్‌లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్‌చేసి సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు ఎం.డి సలీం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌బండి వేణుగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. పాలమూరు జిల్లా ముద్దుబిడ్డగా నారాయణపేట ప్రజల చిరకాల కోరికైన పేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం, రైల్వే లైన్ ఏర్పాటుకు ఆయన చేసిన కృషి చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి దీర్ఘాయుష్మంతుడై ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో బోర్డ్ సభ్యుడు పోషల్ రాజేష్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహిమూద్ ఖురేషీ, మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు రహమాన్, చాంద్, పోర్ల మైనొద్దీన్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్వ మనోజ్, అఖిల్‌రెడ్డి, కార్తీక్, పల్లా అనిల్, బండి ఆనంద్, సిద్ధన్, లక్ష్మణ్, జనార్దన్, బస్సప్ప, రామ్ గోపాల్, జనార్దన్ గౌడ్, అఖిల్, రవి గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత నవంబర్8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. రైతులకు 2లక్షల రుణమాఫీ చేసి దేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, అరుణ్ కుమార్, మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలం అధ్యక్షులు ప్రకాశం, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతు నాయక్, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ విష్ణు, రవికాంత్, కమలాకర్ గౌడ్, మోహన్, మాజీ ఎంపిటిసిలు, మహంకాళివిష్ణు, తిరుమలేష్, మాజీ కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, తౌఫిక్, పెద్ద బాలరాజ్, దేవరాజ్, మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అషు, వెంకటేష్, బసవరాజ్, రవి, వినయ్, కార్తీక్, దిలీప్, ప్రవీణ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**దేవరకద్ర, నవంబరు 8 ప్రభాతవార్త:** సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు గుడిబండ గ్రామంలో, గుడిబండ గౌని అమరేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి, సంబరాలు చేసుకుని, లాంగ్ లైవ్ రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గుడిబండ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**రాజాపూర్, నవంబరు8 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం రాజాపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ముఖ్యకూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి బాణా సాంచ కాల్చుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసినకేకును కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక్కరికి ఒకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బాలానగర్‌లో:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాలానగర్ మండలం పెద్దాయపల్లి చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్‌తో పాటు, సీనియర్ నాయకులు కేఎస్‌ఆర్ వెంకట్ రెడ్డి, వెంకట్ నాయక్, మండలకాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు శ్రీనాథ్ నాయక్, మైనార్టీ అధ్యక్షులు రఫిక్, ఓబిసి మండల అధ్యక్షులు యాదయ్య, పుట్ట మహేష్, దశరథ్ నాయక్, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**ఇటిక్యాల నవంబరు8 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శనివారం బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరు మీద అర్చన చేయించి రాష్ట్రంలో సుభిక్ష పరిపాలన కొనసాగించాలని కోరుకుంటూ ఆయన అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని పూజా కార్యక్రమాలు చేపట్టారు. పూజలు చేసిన వారిలో ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి. అల్లంపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి. మాజీ సర్పంచ్ మధు నాయుడు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిశ్యామ్. రాజు ప్రభాకర్. అంజి. రాము. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**-నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ**





రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, నవంబర్8 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శనివారం హైదరాబాదులో వారి నివాసంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, నాగర్‌కర్నూల్ జిల్లా వార్త స్టాఫర్ బచ్చు రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి రేవంత్‌రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో కొనసాగుతున్న రేవంత్‌రెడ్డి పాలనపై ప్రశంసలు కురిపించారు. అదే విధంగా సీఎం రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంజీవ యాదవ్, రిటైర్డు ఉపాధ్యాయులు యెన్నం కృష్ణారెడ్డిలు ఉన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**వెల్దండ, నవంబర్ 8 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పేరు మీద కేక్ కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పెన్నులు డిక్షనరీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాని గడీల పాలన నుండి విముక్తి చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ప్రతి విద్యార్థిమంచిగా చదువుకొని ఉన్నతస్థాయిలో రాణించాలని విద్యా ర్థులకు సూచించారు. అవినీతి రహిత పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మట్ట శివ గౌడ్, బాదేపల్లి అరుణ్, పుట్టశివ, సమీర్, సతీష్, అఫ్రోజ్, జీవన్, మల్లేష్, కుమార్, రఘు, అరవింద్, తదితరులు ఉన్నారు.

## తమ భూమిని రక్షించాలని రైతుల ఫిర్యాదు



మా భూములు మాకు కావాలని నినదిస్తున్న రైతులు

**వెల్దండ, నవంబర్ 8 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామం గొల్లోనీపల్లి శివారుకు చెందిన సర్వేనెంబర్ 237, 10 ఎకరాల 6 గుంటల భూమిపై సర్వహక్కులు మావేనని గోల్లోనిపల్లికి చెందిన రైతులు దేరంగుల సత్యనారాయణ, వెంకటయ్య, సాలయ్య, సత్తయ్య, యాదయ్య, యాదమ్మ, చిన్న జంగయ్యలు అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం రైతులు తమ భూమిని రక్షించాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాతల కాలం నుండి వచ్చిన భూమిపై వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని, ప్రభుత్వ రికార్డులలో తరతరాలుగా మేమే ఉన్నామని, మా గ్రామానికి చెందిన కొందరు, ఇతర గ్రామాలకు చెందిన వారు కొందరు కలిసి, తప్పుడుపత్రాలు సృష్టించి భూములను లాక్కోవాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా భూమి చుట్టూ ఉన్న కడీలను ధ్వంసం చేసి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మా భూమిజోలికి వస్తేఅందరం కలిసి ఆత్మహత్య చేసుకుంటామన్నారు.

## నేడు వార్షికోత్సవ వేడుకలు

**నారాయణ పేట, నవంబరు8 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా పరిధిలోని పగిడిమర్రి మఠంలో ఆదివారం శ్రీ నిస్సల తాపసిరాతీ ఆత్మానంద యోగేశ్వర విరక్తశ్రేయ మఠాధిపతి మోటా నారాయణ స్వామి ఆధ్వర్యంలో అష్టమ ఆగేమాస్ నిత్యపూజ 7వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఉదయం 7 గంటలకు గణపతి హోమం, 9 గంటలకు ఆత్మానందేశ్వర అభిషేక పూజ, 11 గంటలకు మహా గౌడమి త్రిపుటి 12 గంటలకు మానవసేవ కార్యక్రమం మధ్యాహ్నం 1 గంటకు తృప్తిభోజనములు 1.30 గంటలకు మానవసేవ బహుకరణ నిర్వహిస్తారు. భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందం పొందాలని నిర్వాహకులు కోరారు. సమాజ సేవతోపాటు భక్తి మార్గంలో ముందుకు సాగాలని తెలిపారు.

## మల్లేపల్లి బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



మల్లేపల్లి నూతన బీసీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు

**రాజాపూర్, నవంబరు8 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో శనివారం బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ గ్రామ కమిటీ అధ్యక్షునిగా అల్వాల శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా వడ్డె బాలరాజు, పిప్పల్ల శ్రీశైలం గౌడ్, కమ్మరి రామకృష్ణచారి, కోశాధికారిగా కటిక శ్రీను, కటిక అనీల్, సోషల్ మీడియా కన్వీనర్‌గా కటికె అనిల్, అల్వాల రాజులతో పాటు మరికొంతమందిని కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ బీసీసంఘం అభ్యున్నతి కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మేకల శ్రీశైలం యాదవ్, కత్తెర కృష్ణయ్యయాదవ్, వనపర్తి నరహరి, మాజీ ఎంపీటీసీ సభ్యులు లక్ష్మయ్య, వెంకట్‌రాజు, ఆవ రాములు, దండు శ్రీశైలం, పొలమోని లింగం, సింగిల్ విండోమాజీ డైరెక్టర్ తక్కెనపల్లి రాజు, పండ్ల నర్సింలు, రామకృష్ణ, అశోక్, జనిగల శేఖర్ యాదవ్, యాదగిరి గౌడ్, సున్నం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ తరపున ప్రచారం చేసిన దామరగిద్ద యాదవ సంఘం సభ్యులు

**దామరగిద్ద, నవంబరు 8 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఇవాళ యూసుఫ్ గూడాలో డోర్ టు డోర్ ప్రచారం చేసిన దామరగిద్ద మండల యాదవ సంఘం సభ్యులు ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షులు పిడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఓటు వేసి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పసుల చవడప్ప యాదవ్, సీనియర్ నాయకులు ద్యావర్పల్లి వెంకటప్ప యాదవ్, గద్దమీది ఉషనప్ప యాదవ్, పున ఉషనప్ప యాదవ్, మహేష్ యాదవ్, గద్దమీది అంజప్పయాదవ్, నంభి ఉషనప్ప యాదవ్, కుర్మప్పయాదవ్, నగేష్ యాదవ్, తుప్పాలి అంజప్ప యాదవ్ పాల్గొన్నారు.

## సన్న బియ్యం కేంద్ర ప్రభుత్వ పుణ్యమే

(మొదటి పేజీ తరువాయి)

చేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ. 2,800 కోట్లు మాత్రమే ఉచిత సన్న బియ్యం పథకానికి ఖర్చు చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో 2.85 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ పథకంలో లబ్ధి చేకూరగా ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్ కార్డుల పంపిణీతో ఆ సంఖ్య 3.10 కోట్లకు చేరింది. రాష్ట్రంలో మొత్తం 94 లక్షల రేషన్ కార్డులు కలిగిన లబ్ధిదారులకు సన్నబియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఆయన వివరించారు. పేద ప్రజలతో పాటు రాష్ట్రంలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రభుత్వపాఠశాలల్లో మధ్యాహ్న భోజనపథకం, అంగన్‌వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం కోసం ఈ సన్న బియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది కూడా కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యం మాత్రమేనని అన్నారు. ఇప్పటివరకు వనపర్తి నియోజకవర్గానికి వచ్చిన నిధులు అన్ని కూడా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు గా ఆయన పేర్కొన్నారు. కేంద్రం నిధులను కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకొని తప్పుడు ప్రచారం చేస్తుందని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి మహిళలకు బతుకమ్మ చీరలనుపంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు ఉచిత ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని ఇందిరమ్మ పథకం కింద గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలని రైతులకు రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ. 7500 చొప్పున నిధులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## 360 టిప్పర్ల మట్టి పోశాం..

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టామని తెలిపారు. అన్ని వార్డులకు సమానంగా నిధులు, పనులు కేటాయిస్తున్నామని, మున్సిపాలిటీ అభివృద్ధే తమ ధ్యేయమని తెలిపారు. శనివారం జడ్చర్ల లోని రెండంతస్తుల నిర్మాణంలో ఎర్రగుట్ట వద్ద సమీపంలో 91 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను తనిఖీ చేయగా అందులో 43ఇండ్లకు తాళం వేసినట్లు గుర్తించామని, అందులో 40ఇండ్లకు సంబంధించినవారు స్థానికులు కారని నిర్ధారించినట్లు తెలిపారు. ఆదివారం కూడా ఇండ్ల వద్ద తనిఖీ చేస్తామని మొత్తం 400కు పైగా ఉన్న ఇండ్లను తనిఖీచేసి అసలైనలబ్ధిదారులకే ఇండ్లుఅందజేస్తామని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో కౌన్సిలర్లు అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు. తమకు పార్టీలు ప్రాంతాలు అనే భేదాభిప్రాయాలు లేవని అన్ని వార్డులకు సమానంగా అభివృద్ధి పనులు చేపడుతామని స్పష్టం చేశారు.

## లైన్‌మెన్‌కు కాంగ్రెస్ నేతల పరామర్శ

**ఊట్కూర్, నవంబర్ 8 ప్రభాతవార్త :** విధి నిర్వహణలో గాయపడిన లైన్‌మెన్ మైనొద్దీన్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి కాంగ్రెస్ నాయకులు శనివారం ఆయన నివాసానికి వెళ్లారు. ఊట్కూర్ మండల కేంద్రంలోని ఎల్‌బీ నగర్‌కు చెందిన మైనొద్దీన్, నారాయణపేట టీజీఎస్పీడీసీఎల్‌లో పని చేస్తూ గాంధీనగర్‌లో విద్యుత్ సమస్యను సరిచేస్తున్న సమయంలో కరెంట్ షాక్‌కు గురైన విషయం తెలిసిందే. హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆయన ప్రస్తుతం ఆరోగ్యం కుదుటపడి ఇంటికి చేరుకున్నారు. ఆయనను పరామర్శించేందుకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డి.విఘ్నేశ్వర్‌రెడ్డి, మొహమ్మద్ అర్పత్, నర్సింహగౌడ్, త్రిప్రాస్‌పల్లి రామకృష్ణ, సందాపురం రవికుమార్, మల్లేపల్లి అశోక్‌కుమార్, ఆర్‌ఎంపీ డా. రాఘవేందర్ గౌడ్, నిడుగుర్తి సలీం, నరేశ్ హాజరయ్యారు.

## ఘనంగా ఎల్‌కె అద్వానీ జన్మదిన వేడుకలు

**మహబూబ్‌నగర్, నవంబరు 8 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఎల్ కే అద్వానీ జన్మదినం సందర్భంగా పాలమూరు మున్సిపల్ కార్పొరేషన్ 56 వ డివిజన్ నాయకులు దర్పల్లి హరికృష్ణ, దోమలక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులకు భోజనం వాటర్ బాటిల్‌లను అందజేసారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని, అత్యుత్తమ పార్లమెంటేరియన్ అవార్డ్ గ్రహీత, భారతరత్న లాల్‌కృష్ణ అద్వానీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి ఆశయాలను కార్యకర్తలు అందరూ పాటించాలని అన్నారు. బీజేపీ నాయకులు పాండు రంగా రెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, వేణు, రాచాల శ్రీధర్, లక్ష్మణ్ నాయక్, కిశోర్‌గౌడ్, కావాలి శివ అభి పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే లెక్కలు బహిరంగంగా ప్రకటించాలి

**బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్**



మాట్లాడుతున్న బూర్గుపల్లి కృష్ణ యాదవ్

**జడ్చర్ల, నవంబరు8 ప్రభాతవార్త :** సమగ్ర కుటుంబ సర్వే ద్వారా రాష్ట్రంలోని అన్ని కులాల ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక, ఆస్తుల వివరాలను సేకరించిన రాష్ట్ర ప్రభుత్వం వివరాలను గ్రామ, మండల, జిల్లా ల వారిగా వెల్లడించాలని బీసీ జాగృతి సేరాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జడ్చర్ల మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలతోపాటు, భూములు ఏ సామాజిక వర్గం గుప్పెట్లో ఉన్నాయో రాష్ట్ర ప్రజలందరికీ తెలుస్తుందని అన్నారు. డెడికేషన్ కమిషన్, బీసీ కమిషన్ చైర్మన్ లు అందించిన నివేదికలను రాష్ట్ర ప్రజల ముందు ఉంచకుండా ఎందుకు దాపరికం చేస్తున్నారని, నిజాలు బయటికి వస్తే పాలకుల పీఠాలు కదులుతాయని భయమా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీవచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ఇండియా కూటమి పార్లమెంటు సభ్యులతో కలిసి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి, విద్యా, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, రాజకీయపారిశ్రామిక, రంగాలలో చట బద్ధతతో కూడుకున్న రిజర్వేషన్లను కల్పించేలా ఒత్తిడి తేవాలని కోరారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేశాకే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిరఘునందన చారి, నియోజకవర్గం అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, మండల అధ్యక్షులు గొడుగు నర్సిములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా నాయకులు, లింగపేట్ శేఖర్, పట్టణ అధ్యక్షులు శివరాములు, మాచారం శ్రీనివాస్, మండల కార్యదర్శి చెన్నయ్య, కరాటే మాస్టర్ విజయ్ పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి
- విద్యుత్ అధికారులతో కలిసి ప్రజాబాట కార్యక్రమం

**జడ్చర్ల, నవంబరు8 ప్రభాతవార్త:** వార్డుల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శనివారం వార్డులోని అయోధ్యనగర్, టీచర్స్ కాలనీ, విద్యానగర్‌లో విద్యుత్తు, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. ప్రధానంగా విద్యుత్ సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు అధికారులతో కలిసి పలు సూచనలు, సలహాలు అందించారు. కాలనీలో ప్రధాన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. వారివెంట మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొడుగల్‌యాదయ్య, కాలనీవాసులు రాజేష్ గౌడ్, జానకి రాములు, కృష్ణయ్య, మురళి, వెంకటేష్, అజయ్, కిరణ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ అధికారులతో కలసి సమస్యలు తెలుసుకుంటున్న కౌన్సిలర్

## ఘనంగా సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినోత్సవం



భూత్పూర్‌లో సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**భూత్పూర్, నవంబరు 8 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదిన వేడుకల్ని శనివారం భూత్పూర్ లో కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు పరస్పరం స్వీట్లు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హరియా నాయక్, పట్టణ కాంగ్రెస్ ఓబిసి అధ్యక్షుడు అగిరి రవి, కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు జామీర్ ఇతర నాయకులు గోవర్ధన్ గౌడ్, మంగలి వెంకట్ నారాయణ, బాలవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగల్‌గిద్దలో సోయాబీన్ కొనుగోలు కేంద్రం



సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ శ్రీకాంత్

**నాగల్‌గిద్ద, నవంబరు 8, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని శనివారం మనూర్ సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ ప్రారంభించారు. ఆరుగాలం కష్టించి పండించిన సోయాబీన్ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించి లబ్ధిపొందాలని, మధ్య దళారులకు అమ్ముకుని ఆగం కావొద్దని మనూర్ సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రైతులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు ంసజీవ్‌పటేల్, సొసైటీ కార్యదర్శి జనార్ధన్, నాయకులు మోహన్‌రెడ్డి, మారుతి, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండాలి

**-పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు**

**సిద్దిపేట అర్బన్, నవంబరు 8, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కావాలంటే మరో 10 యేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండాలని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.ఇమామ్(అత్తు) అన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి సిఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ చేసిన అప్పులను తీర్చుకుంటూ సిఎం రేవంత్‌రెడ్డి నిరంతరం ప్రజాసంక్షేమానికి పాటుపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పూజల గోపికృష్ణ, ముద్దం లక్ష్మీ, సతీష్, సాకి అనంద్, మధు, అంజయ్య, గయాజుద్దీన్, వహాబ్, పద్మ, రేణుక, శ్రీనివాస్, కవిత, సంతోషి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటములు సహజం

**-టి.సాంఘిక సంక్షేమ గురుకులాల డిప్యూటీ సెక్రటరీ రజని**



విజేతలకు కప్‌ను అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, నవంబరు 8, ప్రభాతవార్త:**
ఆటలలో గెలుపు ఓటములు సహజంగా ఉంటాయని క్రీడా పోటీలను స్పోర్టివ్‌గా తీసుకొని ముందుకు సాగాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల డిప్యూటీ సెక్రటరీ రజని అన్నారు. మండల పరిధిలోని మిట్టపల్లిలో జరుగుతున్న 11వ జోన్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ముగింపు పురస్కరించుకొని శనివారం ఆమె పాల్గొని విద్యార్థులు ఆడుతున్న ఆటలను పరిశీలించి అనంతరం ఆయా క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడ పోటీల్లో ఎంత ఉత్సాహంతో పాల్గొన్నారో అదే ఉత్సాహంతో మంచిగా చదువుకొని అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలన్నారు. పరీక్షల సమయం దగ్గరపడుతుందని మంచిగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థుల క్రమశిక్షణ చాలా బాగుందని గురుకులాలలో విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడా పోటీలలో పాల్గొనడానికి కృషిచేసిన పిఈటి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. మూడు రోజుల పాటు కామారెడ్డి, సిద్దిపేట జోన్ లెవల్లో జరిగిన క్రీడా పోటీలలో 15 గురుకుల కళాశాలల నుంచి 1275 మంది విద్యార్థులు, 30 పిఈటిలు, 60 మంది ఎస్కార్ట్ టీచర్స్ పాల్గొన్నారని నిర్వాహకులు వివరించారు. కార్యక్రమంలో డిసిఓ నరసింహచారి, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మాంజలి, ఉపాధ్యాయులు నిర్మల, మీరా, ఇన్‌చార్జి వాసు దేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాస్ఫూర్తితో ఆడాలి-విజయం కోసం పోరాడాలి

**-క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఎస్ఐ శంకర్**

**అల్లాదుర్గం, నవంబరు 8, ప్రభాతవార్త:**
క్రీడలను క్రీడాస్ఫూర్తితో ఆడాలని, గెలుపే లక్ష్యంగా ఆటలో పోరాటం చేయాలని ఎస్ఐ శంకర్ సూచించారు. మండల పరిధిలోని ముస్లాపూర్‌లో ఏఎంపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్ఐ శంకర్ బ్యాటింగ్‌చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ టోర్నమెంట్‌లో పాల్గొననున్న ప్రతి టీం టోర్నీ దక్కించుకునేందుకు (గెలుపుకోసం) క్రీడాస్ఫూర్తితో పోరాటం చేయాలని క్రీడాకారులకు సూచించారు. మండలంలో ప్రీమియం లీగ్ నిర్వహించడం శుభపరిణామమని, క్రీడలతో స్నేహ భావాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు గోండ్ల రవి, ఆయా గ్రామాల క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనే ఎర్రజెండా లక్ష్యం

**-సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**




మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 8, ప్రభాతవార్త:**
సమసమాజ స్థాపనే ధ్యేయంగా సిపిఐ పార్టీ పోరాడుతుందని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. శనివారం హుస్నాబాద్‌లోని అణభేరి, సింగిరెడ్డి అమరులభవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం సిపిఐ అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాల కార్యవర్గ, కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 26వ తేదీన లక్షలాదిమందితో ఖమ్మంలో శతజయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఉత్సవాలకు ప్రపంచంలోని 40దేశాల్లో ఉన్న కమ్యూనిస్టు ప్రతినిధులు, దేశంలోని అన్నిరాష్ట్రాల నుండి కమ్యూనిస్టు కార్యకర్తలు పార్టీశ్రేణులు సానుభూతిపరులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారని, అందుకు సిపిఐ రాష్ట్రసమితి ఏర్పాట్లు చేస్తున్నదని దానిలో భాగంగా ప్రచారాలు నిర్వహిస్తామన్నారు. ఉత్సవాలకు సిద్దిపేట జిల్లా నుండి పార్టీ కార్య కర్తలు పెద్ద ఎత్తున తరలాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ అక్కన్నపేట, కోహెడ మండలాల కార్యదర్శులు కొమ్ముల భాస్కర్, వేల్పుల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేశ్, జేరిపోతుల జనార్దన్(జెజె), పిల్లి రజిని, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొజ్జపురి రాజు, ముంజ గోపి, నాయకులు కొయ్యడ కొమురయ్య, మిట్టపల్లి మొండయ్య, మాడిశెట్టి శ్రీధర్, రోళ్ల భాగ్య, సుధాకర్, వేల్పుల ప్రసన్న కుమార్, గట్టు బాబు, పిట్టల శ్రీను, బందారు లక్ష్మణ్, జాగిరి బాలయ్య తదితరులు ఉన్నారు.

# పోలీసులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్న మంత్రి

**-ఏబివిపి జిల్లా హాస్టల్స్ కన్వీనర్ చెన్నూరి రాజేష్**




ఎబివిపి నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసుల దృశ్యం

**హుస్నాబాద్ టౌన్, నవంబరు 7, ప్రభాతవార్త:**
హుస్నాబాద్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ పోలీసులను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని ఎబివిపి జిల్లా హాస్టల్స్ కన్వీనర్ చెన్నూరి రాజేష్ మండిపడ్డారు. శనివారం ఎబివిపి హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదలచేయాలని డిమాండ్‌చేస్తూ రాష్ట్ర రవాణా, బిసిసంక్షేమ మంత్రి, స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నించిన విద్యార్థులను ముందస్తు అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.8500కోట్ల ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని విద్యార్థిపరిషత్ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ, ప్రభుత్వం విద్యార్థులను విస్మరించిన కారణంగానే స్థానిక శాసనసభ్యులు, మంత్రికి విద్యార్థుల సమస్యలను విన్నవించడానికి వినతిపత్రం అందజేసి ఈ విషయంలో స్పందించాలని క్యాంపు కార్యాలయంలో కోరడానికి బయలుదేరిన విద్యార్థినాయకులను పోలీసులతో అరెస్టుచేయించడం సరికాదని, హుస్నాబాద్ ప్రాంతంలో విద్యారంగ సమస్యలపై నిరసన తెలిపిన కేసులు బనాయించడం, ధర్నాలు చేస్తే జైలుకు పంపడానికి ప్రయత్నం చేయడం, బైండ్ ఓవర్ చేయడం, కనీసం అడుగుదామంటే అడ్డుకొని అరెస్ట్ చేయడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందని అన్నారు. ప్రజాపాలనలో ప్రభుత్వ కార్యాలయమైన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు విద్యార్థులు వెళ్లే హక్కులేదా దోపిడీదారులు, బ్రోకర్లు మాత్రమే లోపలికి పోవడానికి అనుమతి ఉన్నదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేదిశగా వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చరణ్, నగర ఉపాధ్యక్షులు రాహుల్, రాజు, నగర సంయుక్త కార్యదర్శి అంజి, సంతోష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ పాలసీని ఉపసంహరించుకోవాలి

**-సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**




సిబిఎల్ పరిశ్రమలో మాట్లాడుతున్న చుక్క రాములు

**చౌటకూరు, నవంబరు 8, ప్రభాతవార్త:**
కేంద్రప్రభుత్వం ప్రకటించిన లేబర్‌పాలసీని వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్ చేశారు. మండలపరిధిలోని శివంపేటలోని సిబిఎల్ పరిశ్రమలో ఎబిఇన్ బేవ్ ఇండియా ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సమావేశానికి ఎబిఇన్ బేవ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు, రాష్ట్ర సిఐటియు అధ్యక్షులు చుక్క రాములు ముఖ్య అతిథిగా హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులకు అంతంతగా ఉన్న హక్కులు లేబర్‌పాలసీ ప్రకటనతో పూర్తిగా హరించుకుపోతాయన్నారు. కార్యవర్గ హక్కుల రక్షణకై సిఐటియు నిరంతరం పోరాటాలుచేస్తూ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. డిసెంబర్ 7,8,9వ తారీఖులలో మెదక్ పట్టణంలో సిఐటియు రాష్ట్ర 5వ మహాసభలను, డిసెంబరు 31న 2026 జనవరి 1,2,3,4 తేదీలలో విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను విజయవంతం చేయాలని చుక్క రాములు కార్మికులకు పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు సంగారెడ్డిజిల్లా అధ్యక్షులు మల్లేశం, ఉపాధ్యక్షులు బాగారెడ్డి, యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ 2025 క్రీడాపోటీలు

**-విజేతలకు ట్రోఫీలు అందజేసిన రీజినల్ మేనేజర్ శ్రీనివాస్**



ఫొటో/సిద్దిపేట-4: విజేతలకు ట్రోఫీలు అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, నవంబరు 8, ప్రభాతవార్త:**
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ 2025 సందర్భంగా జిల్లాకేంద్రంలో శనివారం క్రీడాపోటీలు నిర్వహించారు. క్రీడాపోటీలలో బ్యాంకుసిబ్బంది ఉత్సాహంగాపాల్గొని క్రికెట్, ఇండోర్‌గేమ్స్‌లో తమప్రతిభను చాటారు. క్రీడాపోటీలు ముగిసిన అనంతరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ బి.శ్రీనివాస్ చేతులమీదుగా విజేతలకు ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ రాఘవ, విజిలెన్స్ ఆఫీసర్ రవితేజ, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్యశిబిరం

**కొండపాక, నవంబరు 8, ప్రభాతవార్త:**
అన్నిరకాల సమస్యలు హోమియోపతివైద్యంలో నయం చేయబడుతాయని డాక్టర్ సౌమ్య అన్నారు. శనివారం దుద్దెడ గ్రామ పంచాయతీ అవరణలో హైదరాబాద్‌లోని రామంతపూర్ ధర్మకిరణ్ ప్రభుత్వ హోమియో అసుపత్రి, సిద్దిపేట ప్రభుత్వ ఆయుష్‌విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఉచితహోమియో వైద్యశిబిరం నిర్వహించారు. ధర్మకిరణ్ ఆసుపత్రి వైద్యులు అనిల్‌కుమార్ చొరవతో వైద్యశిబిరం నిర్వహించారు. రామంతపూర్‌కు చెందిన వైద్యుల బృందం గ్రామస్థులకు చికిత్స అందించారని అన్నారు. దీనికి సహకరించిన పంచాయతీకార్యదర్శి చక్రపాణిని వైద్యబృందం అభినందించారు.

## ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీమంత్రి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీష్‌రావు

**రామచంద్రాపురం, నవంబరు 8, ప్రభాతవార్త:**
తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు కెసిఆర్‌నగర్ కాలనీలో అభివృద్ధి పనులను కాంగ్రెస్ సర్కార్ విస్మరించిందని మాజీమంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. శనివారం కెసిఆర్ డబుల్ బెడ్ రూం వద్ద బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సోమిరెడ్డిల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కొల్లూరు ప్రాంతానికి 5ఎకరాలు శ్మశానవాటికకు, 1.5 ఎకరాలు పాఠశాలకు, 1.5ఎకరాలు ఆసుపత్రికి, 10గుంటలు అగ్నిమాపక కేంద్రానికి కేటాయించామని గుర్తుచేశారు. ఖరీదైనప్రాంతంలో పేదలకు డబుల్ బెడ్‌రూంలు ఇచ్చింది మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన హామీలను అమలు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. ఇక గదిని కూడా కట్టిన దాఖలాలు లేవని అయితే హైడ్రా పేరుతో లక్షల ఇళ్లను మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చేసిందని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠంగా మారాలని హరీష్‌రావు ఓటర్లకు సూచించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు, జిన్నారం మాజీ జడ్పిటిసి సభ్యులు శ్రీకాంత్‌గౌడ్, బాల్‌రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, తెల్లాపూర్ మాజీ వైస్‌చైర్మన్ రాములుగౌడ్, తెల్లాపూర్ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ దేవేందర్‌యాదవ్, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి

**-ఎజివో సుబ్రహ్మణ్యం**



గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం

**వర్గల్, నవంబరు 8, ప్రభాతవార్త:**
క్రీడలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయని ఎజివో సుబ్రహ్మణ్యం, ఆర్‌సివో రాజేశంలు పేర్కొన్నారు. వర్గల్ మండలంలోని ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్‌జెసిలో గతమూడు రోజులుగా జరుగుతున్న అండర్-17 క్రీడలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థి విజేతేనని అన్నారు. అండర్-17 క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఖో-ఖోలో ప్రథమ స్థానం వర్గల్ పాఠశాలకు, ద్వితీయ స్థానం ముత్తంగి పాఠశాలకు దక్కిందని వర్గల్ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి తెలిపారు. అలాగే వాలీబాల్‌లో ప్రథమ స్థానంలో ముత్తంగి పాఠశాల నిలిచిందని, ద్వితీయ స్థానంలో వర్గల్ పాఠశాల, కబడ్డీలో ప్రథమ స్థానం చింతమడక పాఠశాల, ద్వితీయ స్థానంలో తూప్రాన్ పాఠశాల నిలిచినట్లు తెలిపారు. అథ్లెటిక్స్ (లాంగ్‌జంప్) విభాగంలో ప్రథమ స్థానంలో ఎం.లక్ష్మి మెదక్ పాఠశాల, ద్వితీయ స్థానంలో వి.వైశాలి నర్సాపూర్ పాఠశాల, తృతీయ స్థానంలో పి.దీక్షిత వర్గల్ పాఠశాల విద్యార్థులు నిలిచినట్లు తెలిపారు. అండర్-17 ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను వర్గల్ పాఠశాల కైవసం చేసుకుందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి తెలిపారు.

# పండించిన పత్తినంతా కొనుగోలు చేయాలి

**-యాప్ పద్ధతిని ఉపసంహరించుకోవాలి**

**-టార్జాన్‌పల్లి టోల్‌గేట్ వద్ద పత్తిరైతుల ఆందోళన**



టార్జాన్‌పల్లి టోల్‌గేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న పత్తి రైతులు

**చౌటకూరు, నవంబరు 8, ప్రభాతవార్త:**
ఆరుగాలం కష్టించి పండించిన పత్తిని పూర్తి స్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కొనుగోలులో పరిమితి విధించడం, యాప్ ఆధారిత విధానాన్ని ఉపసంహరించుకోవాలని రైతులు డిమాండ్ చేస్తూ శనివారం టార్జాన్‌పల్లి టోల్‌గేట్ వద్ద సింగూరు చౌరస్తాలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పత్తి కొనుగోలును 12 క్వింటాళ్ల నుంచి 7 క్వింటాళ్లకు తగ్గించడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో పత్తిలో తేమ శాతం పెరిగిందని, 12 శాతం కంటే తక్కువ తేమ పరిమితిని కలిగి ఉండటంతో తమకు తీవ్ర అన్యాయం జరిగే సూచనలు ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. యాప్ ఆధారిత ఎల్-1, ఎల్-2, ఎల్-3 పద్ధతులు స్మార్ట్ ఫోన్‌లు లేకపోవడంతో, సాంకేతిక లోపాలు, సాంకేతికంగా అవగాహన లేక తాము పడరానిపాట్లు పడాల్సి వస్తోందని విస్మయం వ్యక్తం చేశారు. పత్తి విక్రయానికి ప్రత్యక్ష హాజరు కర్మాళ్లను తీసివేయాలని డిమాండ్ చేసారు. నిరసన కార్యక్రమంలో పుల్‌కల్, అందోల్, వట్‌పల్లి, టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్, చౌటకూరు మండలాలకు చెందిన పత్తి రైతులు పాల్గొన్నారు. గతంలో కొనుగోలు చేసినట్లు తమ నుంచి పత్తిని కొనుగోలు చేసి వెంటనే బిల్లులను చెల్లించాలని రైతులు ప్రభుత్వానికి సూచించారు. రైతులు నిరసన వ్యక్తం చేస్తున్న తరుణంలో నారాయణఖేడ్ డిఎస్‌పి, సిఐ, ఎస్ఐ, జోగిపేట సిఐ, పుల్‌కల్ ఎస్ఐ, సంగారెడ్డి అర్బన్ సిఐ, రూరల్ ఎస్ఐ తమ సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు.

## సంకష్టచతుర్థి పూజలందుకున్న వినాయకుడు

**న్యాల్‌కల్, నవంబరు 8, ప్రభాతవార్త:**
సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని రేజింతల్, హద్నూర్ గ్రామాల శివారులో స్వయంభువుగా వెలిసి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న స్వయంభూ శ్రీసిద్ధివినాయక, శ్రీ వరసిద్ధి వినాయక ఆలయాలు భక్తులతో సందడిగామారాయి. ఆలయాల్లోని విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించి చందనంలేపనంచేసి రంగు రంగులపూలు, గరికలతో అందంగా ముస్తాబుచేసి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. రేజింత్ గ్రామశివారులోని సిద్ధివినాయక ఆలయంలో కర్నాటకలోని బీదర్, జహీరాబాద్ పట్టణానికి చెందిన భక్తుల సహకారంతో, హద్నూర్ శివారులోని శ్రీవరసిద్ధి వినాయక ఆలయంలో హద్నూర్ గ్రామానికి చెందిన పాత్రికేయుడు గున్నాల విఠల్ సహకారంతో, ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. వరసిద్ధి వినాయక ఆలయానికి హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ గ్రామ భక్తులతో కలిసి ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## సరస్వతి శిశుమందిర్ అభివృద్ధికి కృషి



శంకుస్థాపన చేసిన రోటరీ క్లబ్ సభ్యులు, పూర్వ విద్యార్థులు

**సదాశివపేట, నవంబరు 8, ప్రభాతవార్త:**
సదాశివపేట పట్టణంలో సేవాదృక్పథంతో, తక్కువ ఫీజ్‌తో భారతీయ సంస్కృతి ఆధారంగా విద్యను అందిస్తున్న శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాల నూతన అంతస్తు నిర్మాణానికి రోటరీక్లబ్ సదాశివపేట, మొహీనాబాద్ డిస్ట్రిక్ట్ రోటరీక్లబ్ సభ్యులు, శ్రీసరస్వతి శిశుమందిర్ పూర్వ విద్యార్థులు శంకుస్థాపన చేశారు. ఈశంకుస్థాపన కార్యక్రమంలో రోటరీక్లబ్ సదాశివపేట అధ్యక్షులు ఓదెల ప్రభుగుప్తా, కార్యదర్శి బుస అశోక్, కోశాధికారి ముద్ర వేణు, సహాయకార్యదర్శి మఠం రాచన్నస్వామి, సర్వీస్ డైరెక్టర్స్ దిడ్డికే వినోద్, డాక్టర్ మామిడి చంద్రశేఖర్, డాక్టర్ రామకృష్ణరెడ్డి, చంద్రికి రవీందర్, శరత్‌చంద్ర, పాఠశాల పూర్వ విద్యార్థి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథ, మాజీ కౌన్సిలర్ కంది ఇంద్రమోహన్‌గౌడ్, వాసరచెట్ల పరమేశ్వర్, కటకం కిరణ్, సంగమేశ్వర్, పాఠశాల కార్యదర్శి తంగడపల్లి లక్ష్మణ్, ఉల్లిగడ్డల నాగు, గందిగే రాజు, ప్రధాన ఆచాజి సంగమేష్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కుల సాధన కోసమే చలో ఢిల్లీ

**-జాతీయ మాల మహానాడు నియోజకవర్గ ఇంచార్జ్ ఆరె కిశోర్**



చలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఆరె కిశోర్

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 8, ప్రభాతవార్త:**
రాజ్యాంగ హక్కుల సాధన కోసమే జాతీయ మాలమహారాడు ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ఆరె కిశోర్ ప్రకటించారు. శనివారం హుస్నాబాద్ పట్టణకేంద్రంలో ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు రాజ్యాంగ హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమం గురించి వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ మీడియా సెల్ కన్వీనర్ జాల శ్రీనివాస్, జై భీమ్ సైనిక్‌దళ్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు దుంద్ర సుమన్, అక్కన్నపేట మండల బాధ్యులు గిరిమల గిరిప్రసాద్, కోహెడ మండల నాయకులు పాక శ్రీనివాస్, హుస్నాబాద్ మండలం నాయకులు సావుల రమేష్, ద్యాగల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గురుకుల జోనల్ క్రీడలు



క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులు

**హత్నూర, నవంబరు 8, ప్రభాతవార్త:**
సాంఘికసంక్షేమ గురుకులవిద్యాలయాల సంస్థ నిర్వహిస్తున్న బాలుర 11వ జోనల్ స్పోర్ట్స్ శనివారం ముగిసాయి. సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన హత్నూరలోని స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళాశాలలో మూడురోజులపాటు సాగిన క్రీడల్లో, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ ఉమ్మడిమెదక్ జిల్లాలకు చెందిన 935మంది క్రీడాకారులు పాల్గొన్నారు. శనివారం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ డిసిఓ, ఉప్పల్‌కళాశాల ప్రధానాచార్యులు పి.వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ పోటీలలో వ్యక్తిగత ఓవరాల్ ఛాంపియన్స్‌గా అండర్ 14 ఉప్పల్ పాఠశాల, అండర్ 17 షేక్‌పేట పాఠశాల, అండర్ 19 సింగూర్ పాఠశాలలు విజేతలుగా నిలిచాయి. ఓవరాల్ ఛాంపియన్స్‌గా అండర్ 14 సింగూర్ పాఠశాల, అండర్ 17 సింగూర్ పాఠశాల, అండర్ 19 సింగూర్‌పాఠశాల మూడూ ఈపాఠశాలే కైవసం చేసుకున్నాయి. ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ఫర్ గేమ్స్‌లో అండర్ 14 సింగూర్ పాఠశాల, అండర్ 17 కొండాపూర్ పాఠశాల, అండర్ 19 అంబేద్కర్ జూనియర్ కాలేజ్, హత్నూర కళాశాలలు కైవసం చేసుకున్నాయి. ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ఫర్ గేమ్స్ అండ్ అథ్లెటిక్స్‌లో అండర్ 14 సింగూర్ పాఠశాల, అండర్ 17 హత్నూర యూజీకళాశాల, అండర్ 19 సింగూర్‌కళాశాల విజేతలుగా నిలిచి ట్రోఫీలు అందుకున్నాయి. ముగింపువేడుకల్లో విద్యార్థుల కవాతు, వీడ్కోలు వందనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## తొలుత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
1925 డిసెంబర్ 26 ఆవిర్భవించిన సిపిఐ భారతగడ్డపై వందేళ్లు పూర్తి చేసుకుంటుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టాపురం లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, కార్మికులతో కలిసి శనివారం కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని తొలుత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. పార్టీశతవసంత ఉత్సవాలు పార్టీ ఆవిర్భవించిన కాన్పూర్‌లో 2024 డిసెంబర్26న ప్రారంభమై దేశవ్యాప్తంగా జరుగుతున్నాయన్నారు. ఉత్సవాలలో భాగంగా ఈనెల 17న జిల్లాకు విచ్చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తలు, కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డిసెంబరు 26 ఖమ్మంలో లక్షలాది మందితో ముగింపుసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. వెట్టిచాకిరీ, కార్మికుల, కర్షకులను దోపిడీ నుంచి విముక్తి చేయడానికి సిపిఐ రాజీలేని పోరాటాలు చేసిందన్నారు. రైతులను, కార్మికులను పెట్టుబడిదారులకు కట్టుబానిసలుగా మార్చే చట్టాలు తీసువచ్చిన బిజెపికి సమయం వచ్చినప్పుడు ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్మిక, కర్షక, ప్రజాసమస్యలపై సిపిఐ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగిరాజు నర్సింలు, రాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.